జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 12 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 6

# సాహిత్య శిఖరం అందెశ్రీకి జర్నలిస్టుల నివాళి

- ఖమ్మంలో అందెశ్రీకి టిజేఎఫ్ ఘన నివాళులు
- జయ జయహే తెలంగాణ గేయ రచయిత అందెశ్రీ మరణం తెలంగాణ ప్రజానీకానికి తీరనిలోటు
- తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు అందెశ్రీ
- తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి,



**జాతీయ కౌన్సిల్ సభ్యులు వేన్నెబోయిన సాంబశివరావు**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** ప్రజాకవి, తెలంగాణ గేయ రచయిత అందశ్రీ మరణం యావత్తు తెలంగాణ ప్రజానీకానికి తీరని లోటును మిగిల్చిందని

మిగతా 2 లో...





# పత్తి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి...

చలి తీవ్రతతో తేమ శాతం విషయంలో పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలి..

- కపాస్ కిసాన్ యాప్ లో దగ్గర లోని జిన్నింగ్ మిల్లుకు స్లాట్ నమోదు చేసుకోవాలి..
- కౌలు రైతులు సిసిఐ కేంద్రాల్లో పత్తి విక్రయానికి రైతు వేదికలలో నమోదు చేసుకోవాలి...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి..

**ఖమ్మం రూరల్, ప్రజాజ్యోతి :** ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి లోని సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక రైతులు ప్రభుత్వ మద్దతు ధరకు పత్తి అమ్ముకునేలా చర్యలు తీసుకున్నామని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలుకు అధికార యంత్రాంగం ద్వారా అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించి, పలు సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. జి.ఆర్.ఆర్. జిన్నింగ్ మిల్స్, పొన్నేకల్లులోని సీసీఐ కేంద్రాన్ని సందర్శించి పత్తి కొనుగోలు ప్రక్రియ, ట్యాబ్ ఎంట్రీ, గేట్ ఎంట్రీ పాస్, పంట నమోదు లను పరిశీలించారు. రైతులు తీసుకువచ్చిన పత్తి పంటను తేమ యంత్రంతో పరిశీలిస్తున్న

మిగతా 2 లో...



# అబుల్ కలాం గులాం మొహియుద్దీన్ 137 వ జయంతి వేడుకలు

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు,విద్యా వ్యాప్తికి కృషి చేసిన యోధుడు,భారతదేశ మొట్ట మొదటి విద్యాశాఖ మాత్యులు స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ,నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్,శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు చోటా బాబా, జిల్లా సేవాదళ్ అద్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఓబీసీ సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,కొంటెముక్కల నాగేశ్వరరావు, జిల్లా ఓబీసీ సెల్ ఉపాద్యక్షులు గజ్జి సూర్యనారాయణ,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,సామినేని వెంకటయ్య,కార్పొరేటర్ రాపర్తి శరత్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, నగర ఓబీసీ, ఎస్టి , మైనారిటీ, ఐ యన్ టి యు సి అద్యక్షులు బాణాల లక్ష్మణ్, శంకర్ నాయక్, షేక్ అబ్బాస్ బేగ్, నరాల నరేష్,కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ, రజీ భాయ్, జహీర్, గద్దం వెంకటయ్య,నూకారపు వేంకటేశ్వరరావు,బీరెడ్డి రమేష్,ముక్రం, ఫజల్ ,బందేల నాగార్జున,చంద్రిక,జాని,రమణ,సందీప్,శ్రీధర్ తదితర నాయకులు పాల్గొన్నారు.అనంతరం ముదిగొండ మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పైలాన్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పాదయాత్ర గుర్తు గా నిర్మిస్తున్న పైలాన్ నిర్మాణ పనులను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరబద్రం,మండల కాంగ్రెస్ నాయకుల తో కలిసి పరిశీలించి పనులను త్వరగా పూర్తి చేయాలని చూచించారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు,మేడేపల్లి సొసైటీ చైర్మన్ సామినేని వెంకటయ్య, మాజీ జడ్పీటీసీ పసుపులేటి దేవేందర్,మండల కాంగ్రెస్ నాయకులు గుడిపూడి బుచ్చిరామయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కందుల బాల చందర్,ఉపాధ్యక్షులు గంట వెంకట్రావు, మాదాపురం గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పునూరి వెంకటరెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు కందుల శంకరయ్య,గోకినపల్లి బీసీ సెల్ అధ్యక్షులు మీగడ నాగేశ్వరావు, పమ్మి కాంగ్రెస్ నాయకులు శివ,గ్రామ కాంగ్రెస్ నాయకులు కట్ల సత్యనారాయణ, పుల్లయ్య, గంట శ్రీను, ఎస్.కె మస్తాన్ పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ అభ్యసన ఫలితాల సాధనే ధ్యేయంగా పనిచేద్దాం

- మన జిల్లాను అగ్ర స్థానంలో నిలుపుదాం
- జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని,జిల్లా అకాడమిక్ అధికారి మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** నూతనముగా ప్రమోషన్ పొంది శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయ శిక్షణా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని 2025 సంవత్సరములో నూతనముగా పదోన్నతి పొందినటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు, 2025 వేసవికాలంలో జరిగిన శిక్షణకు హాజరుకాని ఉపాధ్యాయులకు ఉపాధ్యాయులకు రెండు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం రెండు సెంటర్స్ లలో మంగళవారం ప్రారంభించారు.స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్, స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్, స్కూల్ అసిస్టెంట్ గణితములకు ఖమ్మం జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశిక్షణ సంస్థ (డైట్ ) శిక్షణ తరగతులను పరిశీలించిన తర్వాత జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, పదోన్నతి పొంది ఉన్నత పాఠశాలలకు వచ్చిన తర్వాత 6 నుంచి 10వ తరగతి పాఠ్యపుస్తకాలు, పాఠ్యపుస్తకాల నేపథ్యంపై అవగాహన పొందుతూ వాటిలో ఉన్నటువంటి కృత్యాల ఆధారంగా, ఎలా కృత్యాధార బోధన చేయాలో రిసోర్స్ పర్సన్లు

మిగతా 2 లో...

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ అభ్యసన ఫలితాల సాధనే ధ్యేయంగా పనిచేద్దాం



(మొదటి పేజీ తరువాయి...)
తగిన రీతిలో మెళకువలు వివరిస్తారు కాబట్టి భాగస్వామ్య పద్ధతిలో అందరూ పాల్గొని ఈ శిక్షణను విజయవంతం చేయాలని కోరారు.అదేవిధంగా నూతనంగా పదోన్నతి పొందిన ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్రము ఉపాధ్యాయులకు శాంతినగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్షణ తరగతులు ప్రారంభం అయినాయి.ఈ శిక్షణ తరగతులను పరిశీలించిన తర్వాత జిల్లా విద్యాశాఖ అధికారిని చైతన్యజైని మాట్లాడుతూ శిక్షణను సద్వినియోగం చేసుకొని విద్యార్థుల అభ్యసన ఫలితాలను సాధించడంలో మన జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని కోరారు.ఉన్నత పాఠశాలలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విధను అందించడంలో అభ్యసన ఫలితాలను సాధించడంలో ఈ శిక్షణ ఉపయోగపడుతుందని శిక్షణ పొందిన టీచర్స్ తెలిపారు.జిల్లా విద్యాశాఖ అధికారులు సందర్శించి, ఇచ్చిన గైడ్ లైన్స్ వలన అందరూ చైతన్యవంతులు అయ్యారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి రామకృష్ణ,ఉమ్మడి ఖమ్మం జిల్లా కు చెందిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయ శిక్షణార్థులు,రిసోర్స్ పర్సన్లు,డైట్ కాలేజీ సెంటర్ ఇన్చార్జి శ్రీనివాసరావు శాంతినగర్ స్కూల్ సెంటర్ ఇన్చార్జ్ శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్య శిఖరం అందెశ్రీకి జర్నలిస్టుల నివాళి

(మొదటి పేజీ తరువాయి...)
తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి,జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావులు అన్నారు. ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్లో గల అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అందెశ్రీకి జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అమరహై అందెశ్రీ, జోహార్ అందెశ్రీ అంటూ జర్నలిస్టులు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా చిర్రా రవి,సాంబశివరావులు మాట్లాడుతూ చదువు రాకపోయినప్పటికీ అద్భుతమైన తెలంగాణ ఉద్యమ పాటలు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల గేయాలు రచించి తెలంగాణ స్వరాష్ట్ర మలిదశ ఉద్యమంలో అందెశ్రీ మూలస్తంభంగా నిలిచారని కొనియాడారు. అందెశ్రీ పాటలను గుర్తించిన నేటి తెలంగాణ ప్రభుత్వం జయ జయహే తెలంగాణ గీతాన్ని తెలంగాణ జాతీయ గేయంగా గుర్తింపునిచ్చి పురస్కారం అందించడం అభినందనీయమన్నారు. అలాంటి మహాకవి అందెశ్రీ నేడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని, ఆయన ఆశయాలను, పోరాట స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తుచేశారు.నివాళులు అర్పించిన టీజేఎఫ్ జిల్లా నాయకులు రాంశెట్టి విజేత, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్,వనం నాగయ్య, మందుల ఉపేందర్, కలవకొలను హరీష్ రాజు, మందటి వెంకటరమణ, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, టివిస్ చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, జిల్లా నాయకులు తిరుపతిరావు, హుస్సేన్, గోవింద్, దూసరి కళ్యాణ్, సాయి, సుధాకర్, గణేష్, యాదగిరి, ఉపేందర్, వంగూరి ఈశ్వరి, వుల్లోజు రమేష్, శ్రీధర్, నరేష్, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, దండాల ప్రభాకర్ రెడ్డి,మందా వెంకటేశ్వర్లు, శంకర్, మనోజ్, కొండలు,సతీష్,హరి, బాబు, రాజు, పెంటి వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# పత్తి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి...

(మొదటి పేజీ తరువాయి...)
తేమశాతం ను గమనించారు. రైతులతో మాట్లాడుతూ, వారి సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చలిమంచు దృష్ట్యా తేమశాతంలో కొంత మేర వెసులుబాటు ఇవ్వాలని, అకాల వర్షాల వలన కొంత పత్తి పంట దెబ్బతిన్నందున గిట్టుబాటు ధర కల్పించాలని, సెంటర్ లో కొనుగోలు సాయంత్రం సమయం పెంచాలని,తెచ్చుకున్న పంటను ఆదేరోజు కొనుగోలు చేయాలని రైతులు కలెక్టర్ కు విన్నవించుకున్నారు. తక్షణమే స్పందించిన కలెక్టర్ అధికారులను కొనుగోలులో రైతులకు అన్యాయం జరగకుండా అధికారులు బాధ్యతగా వ్యవహరించి, ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పత్తి పంట తీసుకు వచ్చిన రైతులకు కనీస మద్దతు ధరను చెల్లించడం జరుగుతుందని, అలాగే రైతులు తేమశాతం 12 ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. జిన్నింగ్ మిల్స్ కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసువచ్చిన పత్తిని అధికారులు,సిబ్బంది అందుబాటులో ఉండి తేమ శాతం పేరుతో కొనుగోలు ఆలస్యం చేయకుండా అదే రోజు కొనుగోలు అయ్యేలా చూడాలన్నారు. నవంబర్ నెలలో అధికంగా పత్తి పంట కొనుగోలు జరుగుతుందని, దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని,రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు సకాలంలో అందించాలని తెలిపారు. వ్యవసాయ,మార్కెటింగ్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి, పత్తి కొనుగోలు ప్రక్రియ సజావుగా అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు సౌకర్యార్థం కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుకింగ్ చేసుకునే విధంగా హెల్ప్ సెల్స్ డెస్క్ ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పత్తి పంటను ఆర బెట్టుకుని 12శాతం నిర్ణీత తేమశాతం వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వెళ్తే రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని కలెక్టర్ తెలిపారు. రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా సమీపంలో గల జిన్నింగ్ మిల్లు కు మ్యాప్ చేసుకొని పత్తి పంట విక్రయం జరిగేలా రైతులు చూసుకోవాలన్నారు.మారిన వాతావరణం, తీవ్రమైన చలి పరిస్థితులు దృష్ట్యా తేమ శాతం విషయంలో 12 శాతం పైగా ఉన్న పత్తిని కూడా కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతుందని అన్నారు.పత్తి రైతులతో పాటు కౌలు రైతులు కపాస్ కిసాన్ యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటారని, రైతులతో పాటు కౌలు రైతులు యాప్ లో నమోదు చేసుకుంటే పత్తి అమ్ముకోవడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటాయని కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు రాంప్రసాద్,సంబంధిత అధికారులు వీరాంజనేయులు, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులు చేయడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్రంలో మహిళను కోటీశ్వరులు చేయడమే తెలంగాణ ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు పేర్కొన్నారు మంగళవారం వెంకటాపురం గ్రామంలో ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లుఆశీస్సులతో 3 కోట్లు రూపాయలతో ఇందిరా క్రాంతి సోలార్ ప్లాంట్ శంకుస్థాపన స్థలాన్ని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ఎంపీడీవో సురేందర్, ఏపీఎం హరినారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి తదితరులు పరిశీలించారు.

## మధిర మైనారిటీ స్కూల్ లో జాతీయ విద్యా దినోత్సవం 2025



**మధిర ప్రజాజ్యోతి :** మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవం (నేషనల్ ఎడ్యుకేషన్ డే) ను ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా మధిర టౌన్ ఎస్సై వాకా చంద్రశేఖర్ మాట్లాడుతూ భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న బిరుదాంకితులు అయిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ గొప్ప పండితుడని, స్వాతంత్ర ఉద్యమంలో కూడా ఆయన కీలకపాత్ర పోషించారని, పత్రికలను స్థాపించి ప్రజల్లో రాజకీయ చైతన్యం కలిగించారని అంతేకాకుండా తొలి విద్యాశాఖ మంత్రిగా ఆయన ఆధ్వర్యంలోనే ఐఐటి,యుజిసి ఐఐఎస్సి,సంగీత అకాడమీ సాహిత్య అకాడమీ మొదలైన జాతీయ సంస్థలు స్థాపించబడ్డాయని తెలియజేశారు. విద్యార్థులంతా ఆయనను ఆదర్శంగా తీసుకొని విద్యలో రాణిస్తూ, సమాజ సేవ చేయాలని, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ అలవాటు కావద్దని, తల్లిదండ్రులు వారి పిల్లలని సక్రమ మార్గంలో నడిపించాలని, విద్య ద్వారానే సమాజంలో మంచి పేరు ప్రతిష్ఠలు వస్తాయని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మధిర టౌన్ ఎస్సై గారు, ప్రిన్సిపాల్ అధ్యాపకులు, విద్యార్థులు ముస్లిం పెద్దలు సామాజిక సేవకుడు గోపాల్ రెడ్డి ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీల్లో సత్తా చాటిన శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థిని



**మధిర, ప్రజాజ్యోతి :** శ్రీ సత్య సాయి సేవ ఆర్గనైజేషన్ తెలంగాణ వారు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ 10వ తరగతి విద్యార్థిని షేక్. సుజహత్ ఫరహాన జిల్లా స్థాయిలో మూడవ స్థానంలో, మధిర మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి అందరి మన్ననలు పొందినది, ఈ సందర్భంగా ఆ విద్యార్థినిని కరెస్పాండెంట్ & ప్రిన్సిపల్ బి. అంజన బాబు డైరెక్టర్ చందు ఇన్చార్జి ప్రిన్సిపల్ డి. శ్రీనివాసరావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

## మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం



**మధిర, ప్రజాజ్యోతి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర నందు మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవం (నేషనల్ ఎడ్యుకేషన్ డే) ను ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మందడి రవీంద్రారెడ్డి మాట్లాడుతూ భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న బిరుదాంకితులు అయిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ గొప్ప పండితుడని, స్వాతంత్ర ఉద్యమంలో కూడా ఆయన కీలకపాత్ర పోషించారని, పత్రికలను స్థాపించి ప్రజల్లో రాజకీయ చైతన్య కలిగించారని అంతేకాకుండా తొలి విద్యాశాఖ మంత్రిగా ఆయన ఆధ్వర్యంలోనే ఐఐటి, యుజిసి ఐఐఎస్సి,సంగీత అకాడమీ సాహిత్య అకాడమీ మొదలైన జాతీయ సంస్థలు స్థాపించబడ్డాయని తెలియజేశారు. విద్యార్థులంతా ఆయనను ఆదర్శంగా తీసుకొని విద్యలో రాణిస్తూ, సమాజ సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి. అరుణ, తెలుగు అధ్యాపకురాలు డా. ఎస్ ఇందిర, NSS ప్రోగ్రాం ఆఫీసర్ డా.పి.సుజాత, గులాం అఫ్జల్, హరినాథ్ బాబు, నరసింహారావు, నాగలక్ష్మి ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మంత్రి పొంగులేటి ప్రగాఢ సంతాపం



**పాలేరు ఆర్.సి నవంబర్ 11 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలం లోని మంగళ్‌తండాకు చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు బానోత్ మంగ్య నాయక్, ధర్మతండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు ధరావత్ రామోజీ నాయక్ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. వారి మరణం పట్ల తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఓ ప్రకటనలో ప్రగాఢ సంతాపం తెలిపారు. పార్టీ తరపున తన తరపున మృతుల కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు.

## కోతులను తరిమేందుకు వినూత్న ప్రయోగం

- **కోతుల కోసం చింపాంజీ ఐడియా**
- **వేషధారణలో రైతన్న**





**రఘునాథపాలెం ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం పాపటపల్లి గ్రామంలో మంగళవారం కోతుల బెడదను అరికట్టేందుకు ఒక వినూత్న ఆలోచనకు చేపట్టింది.నిత్యం కోతులతో విసుగు చెందిన ఒక రైతు వాటిని తొలగించుకునేందుకు ఒక వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. కోతుల వల్ల పంట వ్యవసాయ పొలంలో కోతులతో. పంట ప్రతి ఏటా భారీ నష్టం వాటిల్లుతుందని తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు గ్రామస్తులు,విన్నత ఆలోచనతో ఒక రైతు పోతన బోయిన జగ్గయ్య అనే కొండ ముచ్చు వేషధారణతో కోతులను తరుముతున్నారు. ఈ వేషధారణను చూసి భయపడిన కోతులు పరుగులు పెడుతున్నాయి. వేషధారణ ధరించిన రైతు ఈ సందర్భంగా మాట్లాడుతూ కోతులు చింపాంజీలకు భయపడతాయి. కాబట్టి చింపాంజీలను పోలిన దుస్తువులను ధరించి న చూసి కోతులు పరిగెడుతున్నాయి. ఎన్నో రోజుల నుంచి కోతుల బెడదతో, రైతులు వ్యవసాయదారులు, గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.ఈ వి నూత్న పద్ధతి ద్వారా కోతుల బెడదకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నారు.

## జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన విద్యాశాఖ అధికారి చైతన్య జైని



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:**మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి గా చైతన్య జైని, నూతన పదవీ బాధ్యతలు చేపట్టారు.అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

# బహుజన బహుజనుల రాజ్యం రావాలి

- **బహుజనుల ప్రభుత్వం మాత్రమే బహుజనుల బ్రతుకు మారుస్తుంది**
- **ఇబ్రాం శేఖర్ బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు**




**ముదిగొండ నవంబర్ 11( ప్రజా జ్యోతి ):**బహుజన్ సమాజ్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరావు అధ్యక్షత నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రాం శేఖర్ బహుజన సమజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ముందుగా బహుజన మహాపురుషులకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అదేవిధంగా జిల్లా కమిటీ,అసెంబ్లీ కమిటీల సమీక్ష నిర్వహించారు . ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ మాట్లాడుతూ జన కళ్యాణ్ దివాస్ టార్గెట్ ను నిర్దేశించారు, రానున్న రోజుల్లో బహుజన రాజ్యాన్ని సాధించాలంటే మహనీయుల త్యాగాల పునాదులపై రాజ్యాన్ని సాధించాలని ఆయన పేర్కొన్నారు. అలాంటప్పుడే సరైనా నాయకత్వం చేయగలరు. మహనీయులు మానవులే కాని వారి త్యాగం వల్ల మాత్రమే రాజ్యాధికారం సాధ్యం అయ్యింది, మనం త్యాగం చెయ్యకుంటే మార్పును సాధించలేము,మహనీయుల కలలు కన్నా బహుజన రాజ్యాధికారం సాధించాలి,నూటికి 85 శాతం ఉన్న బహుజనులను కూడితేనే రాజ్యమే వస్తుంది. బహుజనుల ఆర్థిక సహకారంతో ఏర్పడిన ప్రభుత్వం మాత్రమే బహుజనుల బ్రతుకు మారుస్తుంది అని అలాంటి జన కళ్యాణ్ దివాస్ విరాళాలను విజయవంతంగా పూర్తి చెయ్యాలి అని అన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి, ఖమ్మం జిల్లా ఇన్చార్జిలు ఎం పుల్లయ్య, శ్రీనివాస్ గౌడ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తడికల శివకుమార్, భద్రాద్రి జిల్లా ఇన్చార్జ్ తాండ్ర వెంకటేశ్వర్లు, ఉమ్మడి జిల్లా నాయకులు పల్లె పొంగు విజయ్ కుమార్, కర్రీ కృష్ణ, వేల్పుల రామయ్య, మిర్యాల నాగరాజు,మట్టే నాగేశ్వరావు,బుర్ర ఉపేందర్, దారేల్లి రమేష్,కారుమంచి నాగరాజు,ఎం.సుభాష్ చంద్రబోస్,ఆధురి కోటయ్య, రమేష్ యాదవ్, యర్రయ్య యాదవ్, నల్లగట్ల సతీష్, బంక వీరభద్రం ముదిగొండ మండల మాజీ అధ్యక్షులు పి రాజశేఖర్, శంకర్, మంద అర్జున్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణిలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** మంగళవారం త్రివేణి లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశానికి మొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేసారు. ఆయన గౌరవార్ధం ఆయన పుట్టినరోజును జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకోవాలని 2008, సెప్టెంబరు 11న కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రకటించింది అని తెలియజేశారు.ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టిన రోజు సందర్భంగా విద్య, జాతీయాభివృద్ధికి, సంస్థల బలోపేతానికి ఆయన చేసిన సేవలను నేడు స్మరించుకుంటారు.ఈ రోజు చదువు విలువ గురించి అవగాహన కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు.తద్వారా ప్రజలకు విద్య ఆవశ్యకతపై అవగాహన పెంచి, ఎక్కువ మంది పిల్లలను స్కూళ్లకు రప్పించే ఏర్పాట్లు చేస్తారు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు, సి ఆర్ ఓ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వై ఆర్ జి కేర్ ఆధ్వర్యంలో హెచ్ఐవి ,టీబీ , సుఖ వ్యాదుల పై అవగాహన



**ముదిగొండ నవంబర్ 11( ప్రజా జ్యోతి ):**ముదిగొండ మండల పరిధిలోని ముదిగొండ గ్రామంలో ఎయిడ్స్,క్షయ, సుఖ వ్యాధులపై గ్రామప్రజలకు అవగాహనా కల్పించడం జరిగింది ఈ సందర్భంగా సూపర్ వైజర్ కె నందిని మాట్లాడుతూ హెచ్ఐవీ , అనేది నాలుగు రకాలుగా సాగుతుందని, సురక్షితం కాని లైంగిక సంబంధాలు, రక్తమార్పిడి, కలుషిత సూది ఇంజక్షన్లు, హెచ్ఐవీ సోకిన తల్లి నుండి జన్మనిచ్చిన బిడ్డకు ఎయిడ్స్ సోకుతుందని, ఆమె తెలిపారు. , 18 సంవత్సరాలు నిండిన వారు ప్రతి ఏటా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఎయిడ్స్ పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సూపెర్వైజర్ నందిని గ్రామ పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ, అంగనవాడి వర్కర్లు, లింక్ వర్కర్ సౌజన్య , గ్రామస్తులు కాలేజీ స్టూడెంట్స్ మొదలగు వారు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో దారికి అడ్డుగా ఉన్న తుమ్మ కంప చెట్లను తొలగింపు



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి:** రఘునాథపాలెం మండలం లోని ఈ స్మశాన వాటికలో ఎవరైనా చనిపోతే తీసుకెళ్లడానికి వెళ్లే దారిలో తుమ్మ చెట్లు పెరిగి, తుప్పలుగా ఏర్పడి పోవడానికి వీలు లేకుండా ఉంది, ఈ విషయం గురించి కాంగ్రెస్ పార్టీ నాయకులు మందా బుచ్చిబాబు దృష్టికి వచ్చిన వెంటనే రఘునాథపాలెం కార్యదర్శి కి తెలియజేయగా స్మశాటితో వాటికలోనే పిచ్చి మొక్కలు చెట్లు, చదరాలను, స్మశాన వాటికి లోని తొలగించి శుభ్రం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, రఘునాథపాలెం కాంగ్రెస్ పార్టీ నాయకులు, పిఎసిఎస్ సొసైటీ డైరెక్టర్ మందా బుచ్చిబాబు, జాలాది శ్రీనివాసరావు , బిక్షం, వీరన్న, కృష్ణ, మొదలగువారు పాల్గొన్నారు.

## స్వర్గీయ ధరావత్ రామోజీ పార్ధివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**పాలేరు ఆర్.సి నవంబర్ 11 ప్రజా జ్యోతి:**కూసుమంచి మండలంలోని ధర్మ తండా గ్రామం కాంగ్రెస్ నాయకులు ధరావత్ సురభి నాయక్ అన్న అయినటువంటి ధరావత్ రామోజీ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.విష యం తెలుసుకున్న కూసుమంచి మండల నాయకులు వారి స్వగృహంలో ధరావత్ రామోజీ పార్ధవ దేహానికి మహమ్మద్ హఫీజ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లంకొండ శరత్, జర్పుల కుమార్.,గుండా భూపాల్ రెడ్డి,గుగులోత్ లచ్చు నాయక్అంతోటి వెంకన్న, బెల్లంకొండ కిరణ్.సైదా లక్ష్మణ్ నాయక్, బానోత్ సంతోష్ నాయక్, ధర్మ తండ గ్రామ కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు.

## కూసుమంచి వాసి గుండా సురేందర్ రెడ్డికి డాక్టరేట్



**పాలేరు ఆర్.సి.నవంబర్11 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండల కేంద్రానికి చెందిన గుండా సురేందర్ రెడ్డికి కాకతీయ యూనివర్సిటీ వృక్షశాస్త్రంలో గౌరవ డాక్టరేట్ ప్రకటించింది. సురేంద్ర రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎథ్నోమెడిసినల్ ప్లాంట్లపై ఇన్వివో ,ఇన్విట్రో అనే అంశంపై పరిశోధనాత్మక గ్రంథాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా డాక్టరేట్ ప్రదానం చేసింది. సురేంద్ర రెడ్డి ప్రస్తుతం మహబాద్ జిల్లా మరిపెడ బంగ్లా డిగ్రీ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తున్నారు. సురేంద్ర రెడ్డి ప్రాథమిక, ఉన్నత విద్య కూసుమంచి ఉన్నత పాఠశాలలో కొనసాగించారు.ప్రభుత్వ పాఠశాల చదివినా కూడా అద్భుతాలు సృష్టించవచ్చు అని నిరూపించారు. క్రమశిక్షణ, పట్టుదలలతో చదివితే ఉన్నత స్థానాలకు చేరవచ్చునని తెలిపారు. డాక్టరేట్ రావడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## పెన్షనర్ల బకాయిలను వెంటనే చెల్లించాలి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఖమ్మం జిల్లా శాఖ మంగళవారం నుండి పెన్షనర్ల పెండింగ్ సమస్యల పరిష్కార నిమిత్తం రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. దీక్షా శిబిరాన్ని జిల్లా శాఖ అధ్యక్షులు మల్లికార్జున రావు ప్రారంభించగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్ గోపీచంద్, కళ్యాణం నాగేశ్వరరావు మాట్లాడుతూ దాదాపు 18 నెలల క్రితం నుండి రిటైర్ అయిన ఉద్యోగులకు రావలసిన బకాయలు చెల్లించకపోగా కనీసం దాచుకున్న జిపిఎఫ్ సొమ్ములు కూడా ఇన్ని నెలపాటు ఇవ్వకపోవడం అనేది దుర్మార్గమైన విషయమని వెంటనే రిటైర్ అయిన ఉద్యోగస్తులకు చెల్లించాల్సిన బకాయిలన్నింటిని చెల్లించాలని నగదురహిత హెల్త్ కార్డులను అందించాలని, 2023 జులై 1నుంచి ఆర్థిక ప్రయోజనాలు కలిగిన పిఆర్సి ప్రకటించాలని,పెండింగ్ లో ఉన్న 5 డి ఆర్ లను విడుదల చేయాలనీ డిమాండ్ చేయడం జరిగింది. నిరాహార దీక్ష లో యుడివిఎస్ రత్నకుమార్, వి అంజయ్య, ఎల్ హరి సింగ్, టి మురళీధర్ రావు,చావా వెంకటేశ్వరరావు కూర్చోడం జరిగింది. దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి పూర్వ రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాములు, వై రవి కుమార్,మాధవరావు, భారతిలు ప్రసంగించడం జరిగింది.రేవా బాధ్యులు జైరామ్,లక్ష్మయ్య,రామారావు,శ్రీనివాస్ రావులు శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలియజేస్తూ మాట్లాడడం జరిగింది.

## నాడు సర్పంచ్ సారు! నేడు బుట్టలు అల్లె కార్మికుడు

- **60 లక్షలతో గ్రామ అభివృద్ధి పనులు బిల్లులు రాక అవస్థలు**
- **మంజూరు చేయాలని ప్రభుత్వానికి వినతి -కుంచపర్తి మాజీ సర్పంచ్ కొరకొప్పల**



**వేంసూరు ,నవంబర్ 11 ప్రజా జ్యోతి :** కుంచపర్తి గ్రామంలో బి ఆర్ యస్ పార్టీ తరుపున యస్ సి రిజర్వుడు స్థానం నుండి పోటీ చేసి గెలిచి అయిదు సంవత్సరాలు బాధ్యతలు చేపట్టిన మాజీ సర్పంచ్ కొరకొప్పుల వెంకటేశ్వరావు పరిస్థితి ఇలా ఉంది నాడు సర్పంచ్ గా గ్రామ అభివృద్ధి చేసిన తను ఈరోజు కుటుంబాన్ని పోషించుకోటానికి బుట్టలు అల్లుతున్నానని కొరకుప్పుల చెప్పుకొచ్చారు, గత ప్రభుత్వం హయాంలో 60 లక్షల పనులు గ్రామంలో చేశాను బిల్లులు మంజూరు అయ్యే సమయానికి ఎన్నికలు కోడ్ వచ్చింది అప్పటి నుండి ఈరోజు వరకు చేసిన అప్పులకు వడ్డీ కడుతున్న దయచేసి ప్రభుత్వం వారు సర్పంచ్ బిల్లులు త్వరగా మంజూరు చేయాలనీ కోరుకుంటున్నాను అని చెప్పుకొచ్చారు

## ఘనంగా రాష్ట్రీయ శిక్షా దివస్, మైనారిటీస్ వెల్ఫేర్ డే వేడుకలు

- **మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు**
- **కారేపల్లి ఎస్సై నవిత**





**కారేపల్లి,నవంబర్11, ప్రజా జ్యోతి:** మహిళలు పురుషులతో సమానంగా అన్నీ రంగాలలో ఎదుగుతున్నారని కారేపల్లి ఎస్సై సాయిన్ని నవిత అన్నారు. సింగరేణి మండల కేంద్రం కారేపల్లి లో గల ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రాంగణంలో గల వైరా నియోజకవర్గ తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో మంగళవారం అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.స్థానిక తహసిల్దార్ ఎ. రమేష్,ఎస్సై సాయిన్ని నవితలు ముఖ్య అతిథిలుగా హాజరై పాఠశాల ప్రిన్సిపాల్ దారా సావిత్రి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ విద్యా దినోత్సవం ఉత్సవాలను ప్రారంభించారు. భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ విద్యపై ఉన్న మక్కువను గుర్తు చేసుకుంటూ విద్యార్థులు వివిధ రకాల ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఆడపిల్ల అనగానే చిన్న చూపు చూడకుండా తల్లిదండ్రులు ఆడపిల్లలకు మగ పిల్లలతో సమానంగా స్వేచ్ఛను ఇవ్వాలన్నారు.మగ పిల్లలతో సమానంగా చదివించాలని, అప్పుడే ఆడపిల్లలు మగ పిల్లలతో సమానంగా అన్నీ రంగాలలో దూసుకెళ్తన్నారన్నారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా మహిళల పురోగతి కూడా ఎంతో ప్రాధాన్యం వహిస్తున్నదని,ఒక మహిళ చదువు కొని వుంటే ఆమె తన పిల్లలకు సమాజం పట్ల అవగాహనే కల్పించే అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి ఆడపిల్లలను చదివించాలని,ఎప్పటికప్పుడు తమ పిల్లలకు సమాజంలో జరుగుతున్న మంచి చెడు పై అవగాహన కల్పిస్తూ వుండాలని సూచించారు.ఒక ఆపదకర పరిస్థితి వస్తే వాటిని ఏవిధంగా ఎదురుకోవాలని, వాటిని ఎలా పరిష్కరించుకోవాలి అనే వాటిపై అవగాహన కల్పించాలని అన్నారు. కుటుంబ ఆర్థిక భారాలను సైతం నేడు స్త్రీ శక్తి లాగుతోందని,ఉన్నత శిఖరాలను చేరుకుని పురుష శక్తికీ తామేమీ తీసిపోమని చాటిచెపుతోందని వంటింటికే పరిమితం కాకుండా అన్నీ రంగాలలో ముందుండే ప్రయత్నం చేయాలని అన్నారు. మహిళలు ఆపద సమయాల్లో అధైర్యపడకుండా, వెంటనే డయల్ 100 కు సమాచారం అంధించాలని,అలాగే లోకల్ పోలీ స్టేషన్ ఎస్ఐ,సిఐ. ఫోన్ నంబర్ లు తమ ఫోన్లో సేవ్ చేసుకొని వుంచాలని అన్నారు. మహిళలను ఉద్యోగం నిర్వహించే ప్రాంతంలోగాని, కాలేజీలు,వీధుల్లోను ఎవరైనా ఇబ్బందులకు గురిచేసినట్లుయితే వెంటనే డయల్ 100కు గాని లేదా షీ టీంకు సమాచారం అంధించాలని ఎస్సై నవిత కోరారు.ఆడపిల్లలు, మహిళలు ఎల్లపుడూ అప్రమత్తంగా వుండాలన్నారు. ఎల్లవేళలా పోలీసు వారు మహిళలకు అందుబాటులో వుంటారని ఇట్టి విషయంలో ఆడపిల్లలు మహిళలు భయపడనవసరం లేదని భరోసానిచ్చారు.అనంతరం చదువులో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థినిలకు మేమేంటోలు ప్రదానం చేసి అభినందించారు.ఆ తర్వాత విద్యార్థినులు పలు సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దారా సావిత్రి, విశ్రాంత ఉపాధ్యాయుడు ఎండి. బాబు,కారేపల్లి మైనార్టీ నాయకులు షేక్ షఫీ,తాజుద్దీన్, యాకూబ్, ఎండి యాకూబ్ పాషా ఉపాధ్యాయులు,భవాని, రాణి,కృష్ణవేణి పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంగణ నియామకాలలో ఎంపికైన 70 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థులు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) సహకారంతో నిర్వహించిన టెలీపర్ఫార్మెన్స్ ప్రాంగణ నియామకాలలో తమ కళాశాలకు చెందిన 70 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలియజేశారు.డిజిటల్ బిజినెస్ సర్వీసెస్, ఓమ్ని ఛానల్ కస్టమర్ ఎక్స్ పీరియన్స్ సొల్యూషన్స్ అందిస్తు భారతదేశంలో 90,000 ఉద్యోగులు కలిగిన అతిపెద్ద సంస్థలో తమ విద్యార్థులు స్థానం సాధించడం హర్షణీయం అని తెలిపారు.ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.2001వ సంవత్సరంలో స్థాపించబడి దాదాపు 25 సంవత్సరాలుగా బహుళజాతి సంస్థల వినియోగదారులకు సేవలు అందిస్తున్న టెలిపర్ఫార్మెన్స్ ఉద్యోగాలకు గాను మొదటి వితడగా నిర్వహించిన గ్రూప్ డిస్కషన్స్ లో 70 మంది విద్యార్థులు ప్రతిభను కనబరిచారని, రానున్న వారం రోజులలో ఆపరేషన్స్ రౌండ్ నిర్వహించి తుది ఫలితాలను వెల్లడిస్తారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు కస్టమర్ సర్వీస్ అసోసియేట్ ,కంటెంట్ మోడరేటర్,అనలిస్ట్ హోదాలో ఉద్యోగాలు నిర్వహిస్తారని తెలిపారు.అమేజాన్, ఫేస్ బుక్,గూగుల్, యూట్యూబ్ వంటి అంతర్జాతీయ సోషల్ మీడియా సంస్థలుక్లైయింట్ గా కలిగిన టెలిపర్ఫార్మెన్స్ సంస్థ తమ కళాశాలను ఎంపిక చేసి నియామకాలను చేపట్టడం తమకు గర్వకారణం అని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 1.92 లక్షల నుండి 2.4 లక్షల వార్షిక ఆదాయంతో పాటు ఇతర సదుపాయాలు అందుతాయని తెలిపారు. ఈ ప్రాంగణ నియామకాలకు సహకరించిన టాస్క్ జిల్లా మేనేజర్ పి. దినేష్ ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపికలు నిర్వహించిన టెలీపర్ఫార్మన్స్ హెచ్.ఆర్. క్యాంపస్ రిక్రూటర్ సయాన్ చక్రవర్తి తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ డా జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యువజన ఉత్సవాలు జిల్లా యువజన, క్రీడల అధికారి సునీల్ రెడ్డి




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రం లో మంగళవారం ఘనంగా నిర్వహించినట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి తుంబూరు సునీల్ రెడ్డి అన్నారు. 29 వ జాతీయ యువజన ఉత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి యువజనోత్సవాలను 850 మంది యువ కళాకారులతో జిల్లా స్థాయి కళాకారుల ఎంపికలను విజయవంతంగా నిర్వహించినట్లు యువజన, క్రీడల అధికారి అన్నారు. స్వామీ వివేకానంద చిత్రపటానికి పూల మాలలతో అలంకరించి, జ్యోతి ప్రజ్వలనతో ఉత్సవాలను ప్రారంభించారు.జానపద నృత్యం గ్రూప్ ఫోక్ డ్యాన్స్, జానపద గేయాలు గ్రూప్ ఫోక్ సాంగ్, వ్యాస రచన, పోస్టర్ తయారీ, వ్రకృత్వ పోటీలు,కవిత్వం, ఇన్నోవేషన్ మొదలగు అంశాలలో ప్రదర్శనలు పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఆర్. ఉదయ్ కుమార్,న్యాయ నిర్ణేతలు విచ్చేసిన జాన్,మాలతీ నాయుడు , ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ లెక్చరర్లు కే.రవికుమార్, ఐ. కిరణ్ కుమార్,కే.మధు,బి.శ్రీనివాస్,జి.వీరన్న,యువజన సంఘాల సమితి అధ్యక్షులు ఉమాశంకర్,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## మర్లపాడు విద్యార్థులకు జిల్లాస్థాయి ప్రతిభా పురస్కారం





**మధిర, ప్రజాజ్యోతి:** T – SAT మరియు TSGHMA సంయుక్తంగా ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వార్షిక జిల్లా స్థాయిఉపన్యాస, వ్యాస రచన మరియు క్విజ్ పోటీలు జిల్లా సైన్స్ మ్యూజియం, ఖమ్మం లో జరిగాయి. ఉపన్యాస పోటీలో – జడ్.పి.హెచ్.ఎస్ మర్లపాడు హై స్కూల్ విద్యార్థిని నరెడ్ల లక్ష్మి తిరుషా రెడ్డి ప్రథమ బహుమతి సాధించింది. వ్యాసరచన పోటీలో వడ్డెరపు ఉమాదేవి ప్రథమ బహుమతి పొంది రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విజేతలైన తిరుషా రెడ్డి ఉమాదేవి లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. భీమరాజు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి చంద్రశేఖర్ రావు, కే రమాదేవి, ఈ వీరయ్య, సుదర్శన వెంకటేశ్వర స్వామి,వై కోటారెడ్డి, లకావత్ బంగారు, రాయల రవి, ఎన్ ఏ రామకృష్ణ ల్యాబ్ అసిస్టెంట్, మరియు ఆఫీస్ సబార్డినేట్ ఎస్.కె నాగూర్ సాహెబ్, తదితరులు గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు.

## మదర్ తెరిసా హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నిరుపేద లకు దుప్పట్లు పంపిణీ..



**తల్లాడ, నవంబర్ 11 ( ప్రజా జ్యోతి న్యూస్ )** తల్లాడలో స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం (ఫంక్షన్ హల్ నందు) మంగళవారం మదర్ తెరిసా హెల్పింగ్ హ్యాండ్స్ ద్వారా నిరుపేద వృద్ధులకు చలికాలం దృష్టిలో వుంచుకొని దుప్పట్లు పంపిణీ చేసారు.హెల్పింగ్ హేండ్స్ నిర్వహకులు కొత్తూరు ఫణి మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా హెల్పింగ్ హెండ్స్ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ, ఎండాకాలంలో చలివెంద్రాలు ఏర్పాటు చేస్తూ ఉన్నాము. అనేక సేవా కార్యక్రమాలు మా ట్రస్ట్ ద్వారా చేయడం జరుగుతుంది. దీనికి మా కమిటి సభ్యుల ప్రోత్సాహం మరవలేనిది. ఇంకా అనేక సేవా కార్యక్రమాలు భవిష్యత్తు లో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమం లో మొక్క క్రిష్ణర్జున్, పెండెం. లక్ష్మి నారాయణ, షేక్ షఫీ, కొత్తూరు ఫణీంద్ర, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాల సారథి సిపిఐ

- శతాబ్ది వసంతాల సభను జయప్రదం చేయండి



**కల్లూరు నవంబర్ 11 ప్రజాజ్యోతి** దేశ స్వతంత్రం కోసం దున్నేవాడిదే భూమి కావాలని భూమి కోసం భుక్తి కోసం పీడిత జన విముక్తి కోసం కార్మిక వర్గ రక్షణ కోసం కష్టజీవులకు అండగా 100 సంవత్సరాల క్రితం 1925 డిసెంబర్ 26వ తారీఖున ఏర్పడిన భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ఉత్సవ బహిరంగ సభ డిసెంబర్ 26వ తేదీ 5 లక్షల మందితో నిర్వహించబడుతుందని సభ ను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు పిలుపునిచ్చారు. కల్లూరు లో బహిరంగ సభ నిమిత్తం విరాళాలు వసూలు చేస్తూ కల్లూరు లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో 100 సంవత్సరాలు గలిగిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని దేశం కోసం దేశ ప్రజల కోసం రైతుల కోసం ఎందరో అమరవీరులు త్యాగాలతో వంద సంవత్సరాలుగా ముందు సాగుతున్న కమ్యూనిస్టు పార్టీని ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగం పెరిగిపోయిందని సామాన్యుడు బతకలేని పరిస్థితిలో ధరలు పెరిగిపోయాయని దేశంలో విచ్ఛిన్నకర శక్తులు దేశ రాజ్యాంగానికి ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే పద్ధతుల్లో పరిపాలన సాగుతుందని లౌకిక భారతదేశాన్ని కాపాడుకోవడానికి కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసిందని రానున్న కాలంలో కమ్యూనిస్టు పార్టీని మరింత బలోపేతం చేయటం ద్వారా ఈ దేశంలో కార్మిక వర్గ రాజ్య స్థాపన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు పాల్గొన్నారు

## ఈనెల 17న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**పాలేరు ఆర్.సి నవంబర్ 11 ప్రజా జ్యోతి:** సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడికి నిరసనగా,ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు,పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు నవంబర్ 17న జరగనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగ జర్నలిస్టుల ఫోరం(ఎంజేఎఫ్) రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆవుల రామరావు పిలుపునిచ్చారు. మంగళవారం కూసుమంచి మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో కూసుమంచి మండల కన్వీనర్ కొమ్ము ప్రభాకర్ రావు, కో–కన్వీనర్ ఇరుగు శ్రీను అధ్యక్షతన జరిగిన ఎంజేఎఫ్ పాలేరు నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు పాలేరు డివిజన్ నుండి అత్యధిక సంఖ్యలో ఎంజెఎఫ్ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పాలేరు డివిజన్ ప్రధాన కార్యదర్శి పోలేపోంగు నాగరాజు,ముదిగొండ మండల ఎంజేఎఫ్,తిరుమలాయపాలెం ఎంజేఎఫ్ నాయకులు పోలేపొంగు వెంకన్న,నవిల బాబు, ఖమ్మం రూరల్ ఎంజేఎఫ్ నాయకులు వెలుతురు వీరకుమార్ పాల్గొన్నారు.

## వెంకటాపురం లో, సోలార్ ప్రాజెక్టు స్థలాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన మూడు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్రాజెక్టు స్థలాన్ని మంగళవారం ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు ఈ కార్యక్రమంలో మధిర ఏఎంసి చైర్మన్ బండారు నరసింహారావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మండల ఎంపీడీవో సురేందర్ నాయక్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి రెడ్డి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శీలం, శ్రీనివాస్ రెడ్డి అనుమాలు కృష్ణారావు , పంబి సాంబశివరావు శీలం వెంకటరామిరెడ్డి ఎర్రుపాలెం మండలం క్రమిస్ట్, అండ్ డ్రగ్గిస్ట్ మండల అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి షేక్ భాషా ఎర్రుపాలెం సొసైటీ అధ్యక్షులు మూల్పూర్ శ్రీనివాస రావు , మధిర ఏఎంసీ డైరెక్టర్ గుదేటి బాబురావు రాజుపాలెం మాజీ సర్పంచ్ బూసుపల్లి వెంకట రెడ్డి పెగళ్లపాడు మాజీ సర్పంచ్ వెంకట నారాయణ వేముల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై దృష్టి సారించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**కల్లూరు నవంబర్ 11 ప్రజా జ్యోతి** కల్లూరు మండల పుల్లయ్య బంజర, లింగాల, గ్రామాల ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేసి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని అధికారులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి సూచించారు. మంగళవారం మండలంలో పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ట్యాబ్ ఎంట్రీ, పంట నమోదులను తనిఖీ చేశారు, యంత్రాల సహాయంతో తేమ శాతం పరిశీలించి రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు రైతులకు సహకరించి కొనుగోలు ప్రక్రియ సజావుగా చేపట్టాలన్నారు. పర్యటనలో భాగంగా మండలంలోని లింగాల, పుల్లయ్య బంజారా గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఎంత మేర దానం కేంద్రాలకు వస్తున్నది ఎంత మేర రవాణా చేస్తున్నది రైతులకు కల్పిస్తున్న వసతుల గురించి రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకుని వచ్చిన రైతులు అధికారుల ద్వారా కొనుగోలు చేయబడిన ధాన్యాన్ని ఎంట్రీ వెంటనే చేపట్టాలని రైతులకు ధాన్యం గురించిన వివరాలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన కుమార్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీలత, తహసిల్దార్ పులి సాంబశివుడు అధికారులు ఉన్నారు.

## కారేపల్లి పోలీసుల ఆధ్వర్యంలో వాహన తనిఖీలు.

- మాదకద్రవ్యాల పంపిణీ పై ఉక్కు పాదం. ఎస్ ఐ, బి గోపి.




**కారేపల్లి,నవంబర్ 11, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రంలో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం ముమ్మరంగ వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనాల తనిఖీలో భాగంగా మాదకద్రవ్యాల సరఫరా నిర్మూలనపై ప్రత్యేక నిఘా పెట్టారు.ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా,ఓవర్ లోడ్ తో తరలి వెళ్తున్న ఆటోలను ఆపి తనిఖీలు చేశారు. గ్రావెల్, మట్టి, ఇసుక తోలకాలకు సంబంధించి అనుమతి పత్రాలు చూపించి తీసుకెళ్లాలని వాహనదారులకు ఎస్ఐ బైర్ గోపి తెలిపారు. ఎలాంటి మాదిగ ద్రవ్యాలు సరఫరా చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని,అట్లా వాహనాలు నడిపే వారి పట్ల చర్యలు ఉంటాయని ఎస్సై హెచ్చరించారు.పలు వాహనాలకు సరైన పత్రాలు లేకపోవడంతో పెనాల్టీ విధించారు.చలానాలు పెండింగ్ ఉన్న వాహనదారులతో ఆన్లైన్ ద్వారా బకాయిలు చెల్లించారు. ఈ వాహనాల తనిఖీ పోలీస్ సిబ్బంది శంకర్,ఓంకార్ తదితరులు ఉన్నారు.

## పేదలకు ఆరోగ్య భరోసా...

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చొరవ
- 83 మందికి రూ. 29 లక్షల సహాయం.



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** పేద ప్రజల కష్టాలను తీర్చడమే నిజమైన ప్రజా ప్రతినిధి లక్షణమని నమ్ముతూ... తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. వైద్య సహాయం అవసరమైన లబ్ధిదారుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను వేగవంతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన లబ్ధిదారులకు ఈ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మంత్రి పొంగులేటి కృషితో పాలేరు నియోజకవర్గానికి ప్రతి నెలా దాదాపు రూ. 1 కోటి విలువైన సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరవుతున్నాయని తెలిపారు. ఈ నిధులతో నెలకు 400 మందికి పైగా లబ్ధి పొందుతున్నారని వెల్లడించారు. తాజా పంపిణీలో 83 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 29 లక్షల విలువ చేసే చెక్కులను అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. సీఎంఆర్ఎఫ్ సహాయం అందుకున్న పేద ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు ప్రభుత్వం అందించిన ఈ సహకారం ఎంతో గొప్పదని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## తెలంగాణ మట్టి వాసనకు ప్రతిబింబం అందెశ్రీ కవిత్వం

- టియూడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ
- ప్రెస్‌క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో అందెశ్రీకి ఘన నివాళులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** తెలంగాణ మట్టి వాసనకు ప్రతిబింబం అందెశ్రీ కవిత్వమని టియూడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా రచయిత,కాలమిస్ట్ అందెశ్రీ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు జర్నలిస్టులు నివాళులర్పించారు. అనంతరం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సభలో కె.రాంనారాయణ మాట్లాడుతూ నిరుపేద,నిరక్షరాస్యుడైన అందెశ్రీ గొర్రెల కాపరి నుండి ప్రజాకవిగా ఎదిగాడని అన్నారు. పల్లె జీవితంలోని కన్నీళ్లు, కష్టాలు, ప్రకృతిలో మార్పులు, మనుషుల బాధలను లోతుగా గమనించడం, అనుభవించడం ద్వారా అందెశ్రీ సహజసిద్ధమైన, హృదయాన్ని కదిలించే ఆసు కవిత్వంతో అతితక్కువ సమయంలోనే ప్రజాకవిగా ఎదిగారన్నారు. తన పాటలతో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ కాంక్షను రగిల్చి లక్షలాది మందిని ఉద్యమ చైతన్యం వైపు నడిపించారన్నారు. ఆయన రాసిన జయజయహే తెలంగాణ' గీతం రాష్ట్ర గీతమైందన్నారు. ఆయన జీవితం, సాహిత్యం అందరికీ ఆదర్శనీయమన్నారు. ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జర్నలిస్టులు కృషి చేయాలన్నారు. యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మైసా పాపారావు,స్తంభాద్రి హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు,యూనియన్ నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నగర కోశాధికారి ఏలూరి వేణు,ప్రెస్‌క్లబ్ కోశాధికారి కళ్యాణ్,ఉపాధ్యక్షులు గండారపు రామారావు, సహాయ కార్యదర్శి శివాజీ, నాయకులు మందా వెంకటేశ్వర్లు, టి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సామినేని హంతకుల అరెస్టు చేయాలి

- డీజీపీకి సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకుల వినతి
- రాజకీయ కక్ష్యలతోనే హత్య
- ఘటన జరిగి 12 రోజులైనా కేసును ఛేదించటంలో నిర్లక్ష్యం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

మంగళవారంఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకులు సామినేని రామారావు హంతకులను అరెస్ట్ చేయాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్ రావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెసరకాయల జంగారెడ్డి.. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి.శివధర్ రెడ్డికి హైదరాబాదులో మంగళవారం వినతి పత్రం సమర్పించారు. పార్టీకి చెందిన సామినేని రామారావును అక్టోబర్ 31వ తేదీన పాతర్లపాడు గ్రామంలో ఉదయం 5:30 గంటల సమయంలో అతి కిరాతకంగా హత్య చేశారని ఈ ఘటన జరిగి ఇప్పటికీ 12 రోజులు అవుతున్నా నిందితులను అరెస్టు చేయటంలో పోలీస్ శాఖ నిర్లక్ష్యం వహిస్తున్నదని ఆరోపించారు.రాజకీయ కక్షతోనే హత్యరామారావు బతికి ఉంటే సీపీఐ (ఎం)ను ఓడించటం సాధ్యం కాదని భావించి రాజకీయ కక్షలతోనే ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కుట్రపన్ని హత్య చేశారని ఆరోపించారు.హంతకులను నేను స్వయంగా చూశాను అని పేర్లతో సహా రామారావు భార్య స్వరాజ్యం పోలీసులకు పిటిషన్ ఇచ్చినా ఇప్పటివరకు నిందితులను అరెస్టు చేయకపోవటాన్ని తప్పు పట్టారు.రామారావు నిస్వార్థ నాయకుడు,స్వగ్రామానికి రెండుసార్లు ఆయన ఏకగ్రీవ సర్పంచిగా ఎన్నికయ్యారని తెలిపారు.రామారావు సతీమణి ఒకసారి గ్రామ సర్పంచ్ గా పనిచేసినట్లు పేర్కొన్నారు.గ్రామంలోని పేదలకు తమ సొంత భూమిని ఇండ్ల స్థలాల కోసం పంచిన చరిత్ర రామారావు కుటుంబానికి ఉందని తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిగా రామారావు సేవలు అందించారని,సీపీఐ (ఎం)లో దాదాపు 50 ఏళ్లుగా కొనసాగుతున్నారని వివరించారు.గత కొంతకాలంగా తన స్వగ్రామం పాతర్లపాడు లో ఉంటూ అభివృద్ధికి పాటుపడుతున్నట్లు తెలిపారు. ఇది సహించలేని కాంగ్రెస్ నాయకులు ఆయన ఉంటే రాజకీయంగా తమ మనుగడ సాగదని భావించి, కుట్ర చేసి హత్య చేశారని ఆరోపించారు.ఈ హత్యకు కారణమైన వారందరినీ అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డీజీపీకి వినతిపత్రం అందజేశారు.

## కల్లుగీత కార్మిక సంఘం నాలుగవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం కరుణాకర్..




**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఈనెల 28, 29 , 30వ తేదీల్లో సూర్యపేట పట్టణంలో జరగనున్న కల్లుగీత కార్మిక సంఘం నాలుగో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం కరుణాకర్ గౌడన్నలకుపిలుపునిచ్చారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలోని గొల్లపాడు గ్రామంలో గల సంఘం కార్యాలయంలో ముఖ్యమైన సంఘం సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం గౌడ్ అన్నలకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4000, ఎక్స్గ్రేషియా 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రమాదాలకు గురైన గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్గ్రేశా 12 కోట్ల 60 లక్షలు వెంటనే విడుదల చేయాలన్నారు. చెట్ల పెంపకానికి ప్రతి సొసైటీకి 560 జీవో ప్రకారం 5 ఎకరాల భూమితో పాటు కల్లు గీత కార్మికులందరికీ సబ్సిడీ రుణాలు ఇవ్వాలన్నారు. ఖమ్మం జిల్లాలోని ఏజెన్సీ ఏరియాలలో రద్దయిన సొసైటీలను వెంటనే పునరుద్ధరించాలన్నారు. గీత కార్మికులందరూ ఐక్యమైన పోరాటం చేసి మన సమస్యలను సాధించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి సొసైటీ అధ్యక్షుడు కొండం ఆంజనేయులు, సభ్యులు బోనపల్లి సంఘయ్య, కొండం కృష్ణ, మీది వెంకటేశ్వర్లు, పరికపెల్లి సుదర్శన్ ,మడి కంటి శంకర్, తాళ్లపల్లి సత్యనారాయణ, బోనెపల్లి వెంకటనారాయణ, బోనెపల్లి సత్యం, కొండం మధు, అండం శేఖర్, మొక్క భాస్కర్, తొండల నాగయ్య, మొక్క కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య సొసైటీ నూతన కార్డుల పంపిణీ

**కారేపల్లి, నవంబర్ 11, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి పెద్ద చెరువు చేపల సొసైటీ నూతన సభ్యుల గుర్తింపు కార్డులను మంగళవారం పంపిణీ చేశారు. గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన పెద్ద చెరువు గిరిజన మత్స్య శాఖ సొసైటీ నూతన సభ్యులుగా 21 మంది అర్హత పొందినారు. వారికి గేటు కారేపల్లి గ్రామపంచాయతీ ఆఫీస్ ప్రాంగణంలో సభ్యత్వ కార్డులను గ్రామపంచాయతీ సెక్రటరీ కె. అనూష కారేపల్లి విశాల సహకార పరపతి సంఘం చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు బానోతు రామ్మూర్తి, గ్రామ పెద్దల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాయిని తిరుపతయ్య, చెరుకూరు వెంకటేశ్వర్లు జక్కుల కుమార్, భానోత్ నాగార్జున్, సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం రైతులను ప్రణాళిక ప్రకారం దివాలా తీయిస్తుంది

- కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 26 దేశవ్యాప్త ప్రదర్శనలు
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,
- నిబంధనలు సడలించి పత్తి, ధాన్యం కొనుగోలు చేయాలి
- జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్
- రైతు సంఘం ఖమ్మం డివిజన్ అధ్యక్షకార్యదలు గా చిలకల వెంకటేశ్వర్లు , ఎస్ కె మీరా ఎన్నిక




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక కేంద్ర ప్రభుత్వం రైతులను ప్రణాళిక ప్రకారం దివాలా తీయిస్తుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు, మంగళవారం ఖమ్మం రామకృష్ణ భవన్ లో చిలకల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం ఖమ్మం డివిజన్ మహాసభ లో రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం లో ఆత్మ నిర్భర్ భారత్,వికసిత్ భారత్ నిర్మాణం పేరుతో అనేక సంస్కరణలు తీసుకువస్తుంది అని , ఈ సంస్కరణలు కార్పొరేట్ సంస్థల లాభాల ,ప్రయోజనాలు కోసం తప్ప రైతుల నష్టాలు, కష్టాలు పరిష్కారం కోసం కాదు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 9 న రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించిన విద్యుత్ సంస్కరణల సర్క్యులర్ ఉచిత విద్యుత్ కు మంగళం పాడే విధంగా ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చ పిలుపు మేరకు జిల్లా, డివిజన్ కేంద్రాల్లో రైతు ప్రదర్శనలు జయప్రదం చేయాలని కోరారు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ మాట్లాడుతూ పత్తి, ధాన్యం కొనుగోల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించడానికి దృష్టి సారించాలి అని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో రబీ సీజన్ సన్న ధాన్యం బోనస్ 63 కోట్ల రూపాయలు విడుదల చేయాలి అని, రుణమాఫీ సక్రమంగా చేయకపోవడంతో రైతులు నిరాశతో ఉన్నారు అని సంపూర్ణ రుణమాఫీ చేయాలని కోరారు,మహాసభ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జెండా సీనియర్ నాయకులు ధానియకుల నాగేశ్వరరావు ఎగురవేశారు.మహాసభ లో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతా భాస్కర్ రావు,కుసుపూడి మధు ,ప్రతాపనేని వెంకటేశ్వరరావు, నాగళ్ళ శ్రీధర్, బోడేపూడి వీరభద్రం,వంకాయలపాటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.నూతన డివిజన్ అధ్యక్షకార్యదలు గా చిలకల వెంకటేశ్వర్లు, ఎస్ కె మీరా సాహెబ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.